


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 165 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 15 సోమవారం జులై 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-




# దర్జాగా దోపిడీ?

### డిజిటల్ ఇండియా మాటున కొత్త పంథాలో స్కామ్
### అనుభవం లేని కంపెనీకి హెల్త్ స్క్రీనింగ్ స్కీమ్ అప్పగింత
### వందల్లో ఖర్చుకు వేలలో వసూళ్లు
### నాణ్యతా ప్రమాణాలు పాటించని వైద్య పరీక్షలు
### ప్రభుత్వం పునారోచించాలంటున్న కార్మికలోకం

నవంబర్ 14, 2022. జీవో 20ని బీఓసీడబ్ల్యూకి హెల్త్ స్క్రీనింగ్ స్కీమ్ అంటూ తీసుకొచ్చారు. పారదర్శకంగా ఉండేందుకు సెంట్రల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎస్‌సీ(కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా పీపీపీ మోడల్‌లో ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సీజీహెచ్ఎస్ రేట్ల ప్రకారమే టెస్టులు చేయాలని రికమండేషన్ చేశారు. 22 టెస్టులకు గాను రూ.3,256 ఇవ్వాల్సిందిగా నిర్ణయించారు. ఈ రేటుతోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రైవేట్ హాస్పిటల్స్ వైద్యం అందిస్తాయి. అయితే, తెలంగాణలో ఎలాంటి సెంటర్స్ లేకుండానే, అనుభవం లేని కంపెనీకి కేవలం కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబెట్టడం వెనకాలే స్కామ్‌కి తెరలేపారు.

**హైదరాబాద్, జూలై 14,** బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు (బీఓసీడబ్ల్యూ) యాక్ట్ 1996 ప్రకారం, ఏదైనా భవనం నిర్మాణంలో ఉంటే, ఒక శాతం సెస్‌ను వెల్ఫేర్ బోర్డుకు బదులాయించాలి. తెలంగాణలో ఏటా రూ.500 కోట్ల వరకు కార్మికుల కటుంబాలకు ఖర్చు పెట్టేందుకు ఆ ఆదాయం సమకూరుతుంటుంది. అయితే, ఇదే అదునుగా కార్మికుల సొమ్ముని దర్జాగా దోచేశారు. అందుకు రక్త పరీక్షల స్కీమ్ వెనుక జరిగిన స్కామ్ ఉదాహరణ. బయటకు అన్నీ పక్కాగా కనిపించినా, అనేక లొసుగులతో కొట్లాది రూపాయలు కొల్లగొట్టారు. డిజిటల్ ఇండియా స్కీమ్‌ని వాడుకుంటూ కొత్త పంథాలో స్కామ్‌కు తెరతీశారు.నవంబర్ 14, 2022. జీవో 20ని బీఓసీడబ్ల్యూడబ్ల్యూకి

మిగతా 2లో

# అతి విశ్వాసమే బీజేపీని దెబ్బతీసింది

### లోక్‌సభ ఫలితాలపై సీఎం యోగి ఆదిత్యనాథ్



అతి విశ్వాసమే బీజేపీని దెబ్బతీసింది అతి విశ్వాసమే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని దెబ్బతీసిందని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ ప్రజలు అధికార బీజేపీకి ఊహించని షాక్ ఇచ్చారు.

2

# నోటిఫికేషన్ ప్రకారమే డీఎస్సీ

### త్వరితగతిన ఉద్యోగాలు ఇవ్వడమే మా లక్ష్యం
### 5-6 వేల పోస్టులతో త్వరలో మరో నోటిఫికేషన్
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

డీఎస్సీ వాయిదా వేయబోం డీఎస్సీని వాయిదా వేయాలంటూ విద్యార్థులు విజ్ఞప్తులు, ధర్నాలు చేస్తున్నారని, అయితే పరీక్ష వాయిదా వేసేదే లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు.



2

# దంచికొట్టిన వాన



హైదరాబాద్ జంట నగరాల పరిధిలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. నగరవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షానికి రోడ్లపై భారీగా వాన నీరు నిలిచి పోయింది. దాంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది.

2

# మేడిగడ్డలో నాలుగు మోటర్లు నడుపొచ్చు

### ప్రస్తుతం 40వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం
### ప్రాజెక్టులు నింపి రైతులను ఆదుకోవాలి
### ప్రభుత్వం పట్టింపులకు పోకుండా మోటర్లు ప్రారంభించాలి
### మాజీ మంత్రి హరీశ్‌రావు

2



## ఫీజు రీయింబర్స్‌మెంట్
# వన్‌టైం సెటిల్‌మెంట్ ఎట్ల చేస్తరు?

### రీయింబర్స్‌మెంట్ ఏమైనా బ్యాంక్ లోనా?
### పార్టీ మారే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించే దమ్ము ఉందా?:
### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



ఫీజు రీయింబర్స్‌మెంట్ బ్యాంక్ లోనా? ‘ఫీజురీయింబర్స్‌మెంట్‌పై వన్‌టైం సెటిల్‌మెంట్ ఏందీ? ఇదేమైనా బ్యాంకు అనుకుంటున్నరా? లోన్లు తీసుకుని వడ్డీలు కట్టలేక సెటిల్‌మెంట్ చేసుకోవడానికి’ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు

2

# ఇల్లెందులో పవర్ రిజర్వాయర్

### కొత్త రకంగా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక
### పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంటు నిర్మాణాలు చేపట్టే ప్లాన్
### 100 మెగావాట్ల పీఎస్పీపీతో పవర్ రిజర్వాయర్
### వినూత్న ఆలోచనతో తెలంగాణ సింగరేణి

**ఖమ్మం, జూలై 14** తెలంగాణలో అతి పద్ద ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి. బొగ్గు ఉత్పత్తితోపాటు థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తితో మహారత్న కంపెనీలకు దీటుగా లాభాలు గడిస్తోంది. తాజాగా వినూత్న ఆలోచనతో తెలంగాణలో పవర్ రిజర్వాయర్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. సంస్థతోపాటు రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో భాగస్వామి కావాలని భావిస్తోంది.సాధారణంగా రిజర్వాయర్ అంటే.. మనకు ఆనకట్టలు, డ్యాంలు గుర్తొస్తాయి. కానీ, పవర్ రిజర్వాయర్ పేరుతో సింగరేణి కొత్తరకంగా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తోంది. ఇందుకు బొగ్గు నిల్వలు పూర్తయిన గనిని ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇందులో పీఎస్పీపీ(పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్) నిర్మించబోతోంది. దిగువన ఒక రిజర్వాయర్, పైన ఒక రిజర్వాయర్ నిర్మించి విద్యుత్ డిమాండ్ తక్కువగా(ఆఫ్ పీక్ అవర్స్) ఉన్నప్పుడు కింది రిజర్వాయర్ నుంచి నీటిని పైకి తోడిపోస్తారు. పవర్ డిమాండ్ (పీక్ అవర్స్) ఉన్నవేళల్లో



మిగతా 2లో

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

### దంచికొట్టిన వాన..

**హైదరాబాద్:** జంట నగరాల పరిధిలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. నగరవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షానికి రోడ్లపై భారీగా వాన నీరు నిలిచిపోయింది. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇదిలా ఉండగా.. నగరంలోని మారేడ్‌పల్లిలో భారీ వాన కురిసింది. 7.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వెల్లడించింది. యూసుఫ్‌గూడలో 7.4 సెంటీమీటర్లు, ముషిరాబాద్‌లో 7, షైక్‌పేటలో 6.9, శేరిలింగంపల్లిలో 6.8, ఖైరతాబాద్ 6.7, మారేడ్‌పల్లి 6.6, ఉప్పల్ 6.6, బేగంపేట 6 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. మల్కాజ్‌గిరి 5.8, కూకట్‌పల్లి 5.6, రహమత్‌నగర్ 5.6 వర్షాపాతం రికార్డయ్యింది. చందానగర్, కాప్రా, గాజులరామారం, కూకట్‌పల్లి, గోషామహల్, ఎల్‌బీనగర్, కార్వాన్, అల్వాల్, అంబర్‌పేట, మలక్‌పేట, సరూర్‌నగర్, సంతోష్‌నగర్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్, చాంద్రయాణగుట్ట, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసిందని అధికారులు వివరించారు.

### అతి విశ్వాసమే బీజేపీని దెబ్బతీసింది

**లక్నో, జూలై 14:** అతి విశ్వాసమే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని దెబ్బతీసిందని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ ప్రజలు అధికార బీజేపీకి ఊహించని షాక్ ఇచ్చారు. 2019లో 62 ఎంపీ స్థానాలు గెలుచుకున్న బీజేపీ, ఈ సారి 33 స్థానాలకు పరిమితమైంది. ఈ నేపథ్యంలో ఆదివారం లక్నోలో బీజేపీ యూపీ వర్కింగ్ కమిటీ సమావేశం వాడివేడిగా జరిగింది. సీఎం యోగి మాట్లాడుతూ, 'ప్రధాని మోదీ నాయకత్వంలో, యూపీలో ప్రతిపక్షంపై నిరంతరం ఒత్తిడి పెంచాం. దీంతో 2014, 2017, 2019 ఎన్నికల్లో విజయం సాధించాం. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు ప్రతిపక్షానికి బదిలీ అయ్యాయి. ఇది మన అతి విశ్వాసం వల్లే జరిగింది. మన అంచనాల్ని తలకిందులు చేసింది. ఓటమితో నీరసపడిన ప్రతిపక్షం.. ఇప్పుడు గెలుపును అందుకొని పుంజుకుంది' అని అన్నారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ వన్‌టైం సెటిల్‌మెంట్ ఎట్ల చేస్తరు?



**విద్యానగర్, జూలై 14:** 'ఫీజురీయింబర్స్‌మెంట్‌పై వన్‌టైం సెటిల్‌మెంట్ ఏంది? ఇదేమైనా బ్యాంకు అనుకుంటున్నరా? లోన్లు తీసుకుని వడ్డీలు కట్టలేక సెటిల్‌మెంట్ చేసుకోవడానికి' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు. ఏండ్ల తరబడి ఫీజులు కట్టకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని సూచించారు. ఆదివారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. 'అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారని మాట్లాడుతున్న అధికార పార్టీ నేతలారా? నిజంగా మీరు అభివృద్ధి చేసున్నట్టు భావిస్తే మీ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి ఉప ఎన్నికల్లో ప్రజా తీర్పు కోరే దమ్ముందా?' అని సవాల్ విసిరారు. ఎమ్మెల్యేలు తమ అక్రమాస్తులను కాపాడుకోవడానికే అధికార పార్టీలో చేరుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నామని వల్లించడం సిగ్గుచేటన్నారు. దొంగ హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కొందరేమో అధికారం ఎకడుంటే ఆ పార్టీలోకి జంప్ అవుతున్నారని విమర్శించారు. బీజేపీలో చేరేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నా.. రాజీనామా చేసి రావాలని చెబుతున్నామని, ఇదే తమ విధానమని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ మోసాలు, దొంగ హామీలను ప్రజలుగుర్తిస్తున్నారని.. అశోక్‌నగర్‌లో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనే ఇందుకు నిదర్శనమని అన్నారు.

### దర్జాగా దోపిడీ!

హెల్త్ స్క్రీనింగ్ స్కీమ్ అంటూ తీసుకొచ్చారు. పారదర్శకంగా ఉండేందుకు సెంట్రల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎస్‌సీ(కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా పీపీపీ మోడల్‌లో ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సీజీహెచ్‌ఎస్ రేట్ల ప్రకారమే టెస్టులు చేయాలని రికమండేషన్ చేశారు. 22 టెస్టులకు గాను రూ.3,256 ఇవ్వాల్సిందిగా నిర్ణయించారు. ఈ రేటుతోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రైవేట్ హాస్పిటల్స్ వైద్యం అందిస్తాయి. అయితే, తెలంగాణలో ఎలాంటి సెంటర్స్ లేకుండానే, అనుభవం లేని కంపెనీకి కేవలం కాంట్రాక్ట్ పద్దతిలో కట్టబెట్టడం వెనకాలే స్కామ్‌కి తెరలేపారు. పథకాలపై అవగాహన లేకుండా ఉండే కార్మికులని టార్గెట్ చేసుకుని స్కీమ్ అమల్లో స్కామ్ చేశారు.డిజిటల్ ఇండియా పథకంలో మొత్తం సీఎస్‌సీ ద్వారానే అమలు చేస్తారు. ఢిల్లీలో కంపెనీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి, ముంబైలో హెడ్ ఆఫీస్ ఉంటుంది. వీరికి మహారాష్ట్ర ప్రభుత్వంతో చేసిన అనుభవం ఉందని అంటున్నా, అక్కడ హిందూ ల్యాబ్స్ అనే సంస్థ ఇలాంటి పథకాలకు సర్వీస్‌లు అందిస్తోంది. కానీ, సీఎస్‌సీ పేరు ఉంటే ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశంతో కూడా ఈ పేరుతో తెలంగాణలో అమలు చేద్దామని అనుకున్న 3 నెలల ముందే కంపెనీ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అప్పటికి తెలంగాణలో ఒక్క ల్యాబ్ కూడా లేదు. ఈ కాంట్రాక్ట్ దక్కించుకున్న తర్వాత 6 నెలల్లో ల్యాబ్స్‌ని ఏర్పాటు చేసుకునేందుకు సమయం తీసుకున్నారు. దీనికి తోడు ప్రతి లేబర్‌కి కాల్ చేసి టెస్టులకు ఒత్తిడి చేశారు. ఇప్పటి వరకు 14 లక్షల కార్మికుల్లో 11 లక్షల మందికి టెస్టులు చేశారు. ఇవి నాణ్యత లేనివిగా కార్మికులు భావిస్తున్నారు. ఈసీజీ తీయకుండానే పంపిస్తున్నారని ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఇలా అనేక లోపాలతో వందల్లో ఖర్చుకు వేలల్లో తీసుకుంటూ, తక్కువ స్టాఫ్‌తో క్యాంపులు ఏర్పాటు చేసి ఫోటోలు అప్ లోడ్ చేస్తున్నారని సీపీఎం నేత శ్రీనివాస్ అరోపిస్తున్నారు. ఇన్ డైరెక్ట్‌గా ప్రైవేట్ హాస్పిటల్స్‌కి మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్కీమ్‌లో ఎక్కువ మొత్తంలో మనీ మిస్ యూజ్ అవుతోందని గుర్తించింది. ఆ డబ్బుతో కార్మికుల పిల్లలకు ప్రత్యేక స్కాలర్ షిప్స్ ఇస్తూ విద్యను ప్రోత్సహిస్తోంది. ఇదే టెస్టులను ప్రైవేట్ ల్యాబ్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అయ్యే ఖర్చుతోనే బిల్స్ క్లెయిమ్ చేస్తున్నారు. అనవసరంగా టెస్టులు చేసి ప్రైవేట్ హాస్పిటల్స్‌కి పంపిస్తున్నారని అక్కడి స్కామ్‌తో తేలింది. దీంతో తెలంగాణలో కూడా కొత్త సర్కార్ ఈ పథకంపై పునరాలోచించాలనే డిమాండ్ పెరుగుతోంది.తెలంగాణ రాష్ట్రం అవిర్భవించాక పంపకాల్లో లేబర్ సెస్ మొత్తంలో రూ.1,463 కోట్లను పీవీ మురళీ సాగర్ అక్రమంగా ఏపీ ప్రభుత్వ అకౌంట్స్‌కి బదిలీ చేశారు. అక్టోబర్ 29, 2014న ఎలాంటి లెక్కలు తేలకుండానే, రేషియో ప్రకారం తెలంగాణకు రూ.609 కోట్లు రావాల్సి ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండానే చెక్కులు జారీ చేశారు. దీనిపై తెలంగాణ కమిషనర్ చిక్కడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ 560/2014 కేసు నమోదు చేసి, అకౌంట్స్‌ని ఫ్రీజ్ చేశారు. అయితే, ఈ వివాదం ముగించేందుకు ఈమధ్య కలిసిన ఇరు రాష్ట్రాల సీఎంల మీటింగ్ ఎజెండాలో చేర్చారు. కానీ, డిస్కషన్ చేయకుండానే వదిలేశారు.అభం, శుభం తెలియకుండా కాయ కష్టాన్నే నమ్ముకుని బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ పనులు చేసుకునే కార్మికుల సెస్ సొమ్ముపైనే అందరి దృష్టి ఉంటుంది. ప్రతి నిర్మాణ రంగంలో లేబర్‌కి ఒక శాతం సెస్‌ల రూపంలో కంపెనీల నుంచి చెల్లించాలి. వాటిని వారి కుటుంబాల అవసరాలకే ఖర్చు చేయాలి. కానీ, కేసీఆర్ బీసీ బంధుకి రూ.300 కోట్లు, కరోనా ఖర్చుల్లో రూ.1000 కోట్లు వాడేసుకున్నారు. ఇప్పటికీ మరో వెయ్యి కోట్లకు పైగానే ఖజానా ఉంది. కానీ, వాటిని అనవసరపు ఖర్చులకు, పనికి రాని స్కీమ్‌లకు ఖర్చు చేసేందుకు ఉన్నతాధికారులు ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి కార్మికుల కుటుంబాల జీవితంలో వెలుగు నింపేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### ఇల్లెందులో పవర్ రిజర్వాయర్

ఆ రిజర్వాయర్ నుంచి కిందకు పంపిస్తూ జలవిద్యుత్తు ఉత్పత్తి చేస్తారు.ఇక నీటిని ఎత్తిపోయడానికి సౌర విద్యుత్ వినియోగించేలా సింగరేణి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పద్ధతిలో విద్యుత్ ఉత్పత్తిని హైబ్రిడ్ పవర్ జనరేషన్ అని కూడా అంటారు. ప్రైవేటు రంగంలో ఇలాంటి ప్లాంట్లు వస్తున్నాయి. ప్రభుత్వ యాజమాన్యంలోని సింగరేణి ఆ దిశగా ఆలోచన చేయడం శుభ పరిణామం.ఈ హైబ్రిడ్ పవర్ జనరేషన్ సింగరేణికి చాలా ఈజీ. భూగర్భ గనులు అయినా, ఓపెన్‌కాస్ట్ గనులు అయినా కిలోమీటర్లకొద్దీ తవ్వుతారు. ఓసీపీల్లో బొగ్గు నిల్వలు పూర్తయిన వాటిని హైబ్రిడ్ పవర్ జనరేషన్‌కు ఉపయోగించుకోవాలని సింగరేణి భావిస్తోంది. వాటిలో పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంటు నిర్మాణాలు చేపట్టాలని ప్లాన్‌చేస్తోంది.సింగరేణి యాజమాన్యం ఆలోచన వెనుక రెండు లాభాలు ఉన్నాయి. ఒకటి సంస్థకు అవసరమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవడం. తర్వాత కమర్షియల్‌గా సంస్థకు అదనపు లాభాలు చేకూర్చడం. ఇక థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో పెరుగుతన్న కాలుష్యం నియంత్రించే ఆలోచన. ఇలా అన్నిరకాల ప్రయోజనాల కోసం సింగరేణి హైబ్రిడ్ విద్యుత్ ఉత్పత్తి వెనుక ఉన్నాయి.సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి దిశలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అవి దేశంలో పెరగాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీంతో థర్మల్ ప్లాంట్లపై ఆధారపడే అవసరం ఉండదు. ఈ క్రమంలోనే తెలంగాణలో సింగరేణి వినూత్న ఆలోచన చేసింది.ప్రస్తుతం సింగరేణి సంస్థ ఇల్లెందులో 100 మెగావాట్ల పీఎస్పీపీతో పవర్ రిజర్వాయర్ నిర్మించాలని భావిస్తోంది. ఇందుకు రూ.6 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తోంది. తద్వారా నిరుపయోగంగా ఉండిపోయే గని ప్రాంతాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకురావచ్చు. అని సింగరేణి ఈ దిశగా అడుగులు వేస్తోంది.

### నోటిఫికేషన్ ప్రకారమే డీఎస్సీ

హైదరాబాద్, జులై 14 : డీఎస్సీని వాయిదా వేయాలంటూ విద్యార్థులు విజ్ఞప్తులు, ధర్నాలు చేస్తున్నారని, అయితే పరీక్ష వాయిదా వేసేదే లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. విద్యార్థులు పరీక్షలు రాయాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ నెల 18 నుంచి నిర్వహించే పరీక్షలకు హాజరై, సెలక్ట్ కావాలని సూచించారు. ఇదే చివరి డీఎస్సీ కాదని, ఇందులో సెలక్ట్ కాకపోతే మరో డీఎస్సీ వస్తుందని అన్నారు. ఈ మేరకు డీఎస్సీ వాయిదా వేయాలంటూ అభ్యర్థులు చేస్తున్న ఆందోళనపై స్పందించిన ఆయన.. ఆదివారం గాంధీభవన్‌లో మాట్లాడారు. నోటిఫికేషన్ ప్రకారమే ముందుకు వెళ్లాలని నిర్ణయించామని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 16 వేల టీచర్ పోస్టుల ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం 5 వేల టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌కు మరో 6వేల పోస్టులను జోడించి తమ ప్రభుత్వం మొత్తం 11 వేల పోస్టులతో నోటిఫికేషన్ జారీ చేసిందని వివరించారు.మిగిలిన 5-6 వేల పోస్టులతో కొద్ది నెలల్లోనే మరో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే నిరుద్యోగులు సమస్యపై దృష్టి పెట్టామని, ఇందులో భాగంగానే 3 నెలల్లోనే 30 వేల మందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చామని తెలిపారు.చెప్పినట్లుగానే సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పూర్తిస్థాయిలో ఉద్యోగాల క్యాలెండర్‌ను ప్రారంభించినట్టు వివరించారు. ఇప్పటికే 13,321 పోస్టుల భర్తీకి సర్వీస్ కమిషన్ చర్యలు చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం పరీక్షల వాయిదాతో అభ్యర్థులు ఇబ్బంది పడ్డారని, ఇప్పుడు ఆ పరిస్థితి రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## మేడిగడ్డలో నాలుగు మోటర్లు నడుపొచ్చు

**గజ్వేల్, జూలై 14:** ప్రభుత్వం పంతాలు, పట్టింపులు, భేషజాలకు పోకుండా నాలుగు మోటర్లను ప్రారంభించి కాళేశ్వరం నుంచి ప్రాజెక్టులు, రిజర్వాయర్లను నింపి రైతాంగానికి అండగా నిలవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఆదివారం సిద్దిపేట, గజ్వేల్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పదోతరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన 75 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఒకొకరికి పదివేల రూపాయల విలువైన ఐ ప్యాడ్‌లను సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. గజ్వేల్‌లో మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం గజ్వేల్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లను తీసుకొచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. మేడిగడ్డ వద్ద ప్రస్తుతం 40 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నదని తెలిపారు. బరాజ్ గేట్లు తెరిచి నదిలో ఉన్న నీటి ప్రవాహానికి అనుగుణంగా నాలుగు మోటర్లను నడిపించే అవకాశం ఉన్నదని సూచించారు.కరువు పరిస్థితిలో కాళేశ్వరం నీటిని తీసుకొచ్చి చెరువులు, కుంటలు నింపితే రైతాంగానికి పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం మోటర్లను ప్రారంభించి కాళేశ్వరం నుంచి మిడ్‌మానేరు, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ జలాశయాలను నింపి వాటి ద్వారా చెరువులను నింపితే రైతులు పంటలు పండించుకుంటారని తెలిపారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తాగు, సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే ప్రభుత్వం మోటర్లను ప్రారంభించి నీటిని నింపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈసారి వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయని, రైతులంతా వర్షాల కోసం కండ్లల్లో ఒత్తులేసుకొని ఎదురుచూస్తున్నారని తెలిపారు.సాగునీటితోపాటు ఎరువులు, విత్తనాలకు రైతులు ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఆయుధమా... దరిద్రమా....

సరిగ్గా ఉపయోగిస్తే సోషల్ మీడియాను మించిన ఆయుధం లేదు. కానీ తప్పుగా ఉపయోగిస్తే దానంత దరిద్రమూ ఇంకొకటి లేదు. నిజానికి ప్రస్తుతం సోషల్ మీడియా ఎంత దారుణంగా ఉంటుందో రోజూ చూస్తూనే ఉన్నాం. నచ్చని వాళ్లపై ద్వేషాన్ని స్ప్రెడ్ చేయడం, నెగెటివిటీ పెంచడం. లేడీస్‌పై ఇష్టమొచ్చినట్లుగా పోస్టులు చేయడం, సెలబ్రెటీలను బూతులు తిట్టడం. ఇలా సోషల్ మీడియాలో జరిగే అకృత్యాలకి అడ్డు అదుపే లేకుండా పోయింది. కనీసం చిన్న పిల్లలు అనే ఇంగితం కూడా లేకుండా వారిపై కూడా సోషల్ మీడియాలో డబుల్ మీనింగ్ ట్రోల్స్, మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు కొంతమంది దరిద్రులు.ఎవరు ఎటు పోతే ఏంటి.. అతనికి వ్యూస్ కావాలి. అతని పర్వర్షన్ హైలైట్ కావాలి. అందుకు ఏమైనా చేస్తారు.. ఎంతకైనా తెగిస్తారు. సభ్య సమాజంతో పని లేదు.. తమ మైండ్‌లో ఉన్న చెత్తనంతా సోషల్‌మీడియాలోకి డంప్ చేస్తారు. పగలబడి నవ్వుకుంటారు. అందుకు తండ్రీకూతుళ్ల పవిత్ర బంధాన్ని కూడా వాడుకుంటారు. సోషల్ మీడియా ఎంత వికృతంగా తయారైందో.. ఇన్‌ఫ్లూయెన్సర్ల ముసుగులో ఎలాంటి నరరూప రాక్షసులు ఉన్నారో మరోసారి తెరపైకి వచ్చింది.ప్రణీత్ హనుమంతు వీడియో చాటింగ్. అందులో అతని తూతుంబర్ బ్యాచ్ చేసిన కామెంట్స్. వీళ్ల వల్గర్ కామెంట్స్ ఎంత దిగజారాయో. వాళ్ల సంభాషణ చూసినవాళ్ల మైండ్ ఎలా మారిపోతుంది. ఇప్పుడు సోషల్ మీడియా మైనర్ల చేతిలోకి కూడా వచ్చేసింది. వాళ్లపై ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తుందో స్పెషల్ గా చెప్పాల్సిన పనిలేదు. ఈ వీడియోలో తండ్రీకూతుళ్ల గురించి అసభ్యంగా మాట్లాడిన ప్రణీత్ హనుమంతు బ్యాచ్.. తమ పిల్లల విషయంలోను అలాగే బిహేవ్ చేస్తారా? ఇలాగే.. వికృతానందం పొందుతారా ? చిన్నపిల్లలపై వీళ్ల పైశాచిక కామెంట్స్ పై సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేగింది. యాక్టర్ సాయి ధరమ్ తేజ్ ట్వీట్ తో మొత్తం ఇండస్ట్రీ దీనిపై డిబేట్ చేసింది. దీంతో సీఎం రేవంత్ దీనిపై సీరియస్ అయ్యారు.. వెంటనే నిందితులపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అమెరికా పారిపోతుండగా ప్రణీత్‌ను బెంగుళూరులో అరెస్ట్ చేశారు హైదరాబాద్ పోలీసులు. త్వరలోనే అతడ్ని హైదరాబాద్ తీసుకువస్తారని సమాచారం. ఇప్పటికే ప్రణీత్‌పై పోక్సో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. చాలా కాలంగా కామెడీ పేరుతో డబుల్ మీనింగ్ డైలాగులు, బూతులతో యూట్యూబ్ సహా సోషల్ మీడియాలో ప్రణీత్ వీడియోలు పోస్ట్ చేస్తున్నాడు. నలుగురు ఐదుగురు ఫ్రెండ్స్‌తో కలిసి ఏదో ఒక టాపిక్ మీద చర్చ పెడుతూ అసభ్యకరమైన కామెంట్లు చేస్తున్నాడు. ఇలానే తాజాగా ఓ తండ్రీకూతుళ్ల వీడియోపై ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతూ ప్రణీత్ రెచ్చిపోయాడు.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మొదటిగా హీరో సాయి ధరమ్ తేజ్ దీనిపై ఇండైరెక్ట్‌గా స్పం దించారు. సోషల్ మీడియాలో మృగాలు ఎక్కువైపోయాయి.. తలి దండ్రులు దయచేసి మీ పిల్లల ఫొటోలు, వీడియోలు ఇందులో పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండండి అంటూ సాయి తేజ్ ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరోలు మంచు మ నోజ్, విశ్వక్ సేన్, అడివి శేష్, కార్తికేయ, సుధీర్ బాబు సహా పలు వురు ప్రణీత్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఏపీ, తెలంగాణ ప్రభు త్వాలను కోరారు. సెలబ్రెటీలు వరుసగా పోస్టులు పెట్టడంతో ప్రభు త్వాలు కూడా వెంటనే స్పందించాయి. సదరు యూట్యూబర్‌పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చాయి. ఇచ్చిన మాట ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ప్రణీత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే తాను చేసింది తప్పేనని.. అనుకోకుండా అలా వీడియో చేశానంటూ ప్రణీత్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. దయచేసి తన తల్లిదండ్రులను ఇందులోకి లాగొద్దంటూ రిక్వెస్ట్ చేశాడు. ఈ మేరకు క్షమాపణలు చెబుతూ కూడా ఓ వీడియోను పోస్ట్ చేశాడు. కానీ నువ్వు చేసింది చిన్న తప్పు కాదు పెద్ద క్రైమ్ అంటూ నెటిజన్లు ప్రణీత్ వెంటపడి మొత్తానికి అరెస్ట్ చేయించే వరకూ సోషల్ మీడియాలో పెద్ద ఉద్యమమే చేశారు.మరి అరెస్ట్ ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుందా..? కానే కాదు.. ఎందుకంటే దొరికింది ఒక్కరే. ఇలాంటి బ్యాచ్ కుప్పలు తెప్పలుగా ఉన్నారు. వీరు చేసే అరాచకాలకు అనేక మంది ఇన్ఫ్లూయెన్స్ అవుతున్నారు. ఈ పరాకాష్టకు తోడు చిన్న పిల్లలపై అఘాయిత్యాలు. చిన్న పిల్లల్ని బయటకు పంపించాలంటే వణికిపోతున్నారు పేరెంట్స్. అయినా చిన్న పిల్లలపై వల్గర్ లాంగ్వేజ్ ఏంటీ బుద్ధి లేకపోతే సరి.చిన్న పిల్లలపైనే కాదు.. సోషల్ మీడియాలో ఏది పెట్టిన ఇప్పుడు వైరలే అవుతోంది. పెరుగుతున్న టెక్నాలజీతో ప్రపంచంలో ఎక్కడేం జరిగినా క్షణాల్లో తెలుస్తోంది. దీనికి తోడు టాపిక్ ఏదైనా.. మన ఓపినియన్‌ను ఎంచక్కా చెప్పుకునే ఫ్రీడమ్ ఉంది. ట్రెండ్‌కు తగ్గట్టు మారడం.. సోషల్ మీడియాను ఉపయోగించుకోవడం పెద్ద తప్పేమీ కాదు. కానీ ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనో.. ఏం అన్నా తమనేం చేయలేరన్న ధీమా వచ్చేస్తుందో అప్పుడు అన్నీ అదుపు తప్పుతాయి. కామెంట్లు కంట్రోల్ తప్పుతాయి. లేటెస్ట్ గా జరిగింది కూడా అదే.ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి? ఎందుకు ఇంతలా దిగజారి మాట్లాడుతున్నారు? వాట్సాప్ , ట్విట్టర్ , ఫేస్బుక్ , యూట్యూబ్ ఇలా ప్లాట్‌ఫామ్ ఏదైనా సరే. అన్నింటినీ నెగిటివ్ కోణంలోనే చూస్తున్నారు. ఏదైనా పోస్టు పెడితే దానికి బాధ్యతాయుతంగా కామెంట్ చేసేవారు ఎంతమంది? అయితే బూతుపురాణం.. లేదంటే క్యారెక్టర్ అసోసియేషన్. అదీ కాకపోతే అంతకుమించిన అలిగేషన్స్ చేయడం. అంతేకాని ఆ పోస్టు దేని గురించి.. ? అది నిజమేనా? కాదా? అని ఫ్యాక్ట్ చేసుకునేది లేదు. చేతిలో ఫోన్ ఉంది కదా అని.. రెచ్చిపోవడం మాత్రమే జరుగుతోంది.పచ్చి బూతులతో నిండిపోతున్న పోస్టులను చూస్తే అసలు వారు చదువుకున్న వారేనా అన్న డౌట్ రాక మానదు. ఎందుకంటే సోషల్ మీడియా ఉపయోగిస్తున్నారంటేనే కాస్తో కూస్తో చదువుకున్నవారై ఉంటారు. మరి వారికి ఆ చదువు నేర్పిన సంస్కారం ఇదేనా ? ఎదురుగా లేరు కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే నొచ్చుకునే మనసులు ఉంటాయి. మొన్నటికి మొన్న ఓ తల్లి పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించిందని ట్రోల్ చేశారు. ఆ ట్రోల్స్ భరించలేక ఆ తల్లి చనిపోయింది. అంతకు ముందు గీతాంజలి అనే మహిళ. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది ట్రోల్స్ కి బలవుతున్న వారే. అసలు బూతులు తిట్టే హక్కు ఎవరిచ్చారు ? ఇలాంటి బూతు, రోత కామెంట్లు పెట్టే హక్కు ఎవరిచ్చారు ? ఒక్కసారి ఆలోచించండి. బాధ్యతగా మెలగండి. అన్నింటికంటే ముందు మనం మనుషులమని గుర్తించండి. ఎదుటి వారికి కనీస గౌరవం ఇవ్వాలన్న ఇంగిత జ్ఞానాన్ని మరవకండి. దయచేసి ఇక నైనా మారండి.. సోషల్‌మీడియాలో కాస్త సంస్కారం చూపించండి.

# జపాన్‌లో లాఫ్ రూల్...

**టోక్యో, జూలై 14,** రోజులో మీరు ఎంత సేపు నవ్వుతారు..? అసలు నవ్వుతారా..? ఈ ప్రశ్నలు చాలా సిల్లీగా అనిపిస్తుండొచ్చు. కానీ మనకున్న రకరకాల ఒత్తిళ్ల నుంచి పైసా ఖర్చు లేకుండా బయటపడే మార్గం నవ్వడం మాత్రమే. అందుకే లాఫింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయండి అంటూ చాలా మంది ఎక్స్‌పర్ట్స్ సలహాలు ఇస్తున్నారు. బలవంతంగా అయినా కాసేపు నవ్వుకోండి అని చెబుతున్నారు. జపాన్ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసింది. “చచ్చినట్టు నవ్వాల్సిందే” అని కొత్త రూల్ తీసుకొచ్చింది. ఆ దేశంలో ఇప్పుడదో చట్టం కూడా అయిపోయింది. పౌరులంతా రోజుకి కనీసం ఒక్కసారైనా కచ్చితంగా నవ్వి తీరాల్సిందే. అలా చేస్తే గుండెపోటు ముప్పు తగ్గిపోతుందట. అందుకే ఇలా కండీషన్ పెట్టింది.నార్త్ జపాన్‌లో యమగర్తలో ఆర్డినెన్స్ కూడా పాస్ చేసింది ప్రభుత్వం. స్థానిక యూనివర్సిటీలో నవ్వుపై పరిశోధనలు చేసి, గుండెపోటు తగ్గిస్తుందని కన్‌ఫమ్ చేసుకున్నాకే ఈ ఆర్డినెన్స్ ఇచ్చారు అధికారులు. గత వారమే ఈ నిబంధన తీసుకొచ్చారు. నిజానికి ఐదేళ్ల క్రితమే ఓ హెల్త్ జర్నల్‌లో ఇందుకు సంబంధించిన ఓ ఆర్టికల్ పబ్లిష్ అయింది. “నవ్వుతో కలిగే ప్రయోజనాలు” అనే టాపిక్‌పై లోకల్‌గా యమగట యూనివర్సిటీలో రీసెర్చ్ జరిగింది. ఇంత రీసెర్చ్ జరిగిన తరవాతే రూల్ తీసుకొచ్చారు. రోజుకోసారి నవ్వడం ద్వారా మానసికంగా, శారీరకంగా కలిగే ప్రయోజనాలేంటో ప్రజలకు అర్థం అవుతుందనే ఉద్దేశంతోనే ఈ నిబంధన తీసుకొచ్చినట్టు ప్రభుత్వం వివరణ ఇస్తోంది. అటు వర్క్ ప్లేసెస్‌లోనూ ఈ రూల్‌ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు అందాయి. పని వాతావరణం ఎప్పుడూ సంతోషంగా ఉండాలని తేల్చిచెప్పారు. అంతే కాదు. ప్రతి నెల 8వ రోజుని “డే ఆఫ్ లాఫ్టర్”గా జరుపుకోనున్నారు. అయితే..ఈ రూల్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు మంచిదే అంటుంటే మరి కొందరు ఇదేం రూల్ అని మండి పడుతున్నారు. నవ్వాలా వద్దా అన్నది వ్యక్తిగత ఇష్టమని, రాజ్యాంగం కల్పించే హక్కుని కాదని బలవంతంగా నవ్వమంటారా అని ప్రశ్నిస్తున్నారు. నవ్వడం ఎంత ముఖ్యమైనప్పటికీ కొంత మంది లోలోపలే హ్యాపీగా ఫీల్ అవుతారని, అలాంటి వాళ్లూ నవ్వాలని ఒత్తిడి తీసుకురావడం సరికాదని వాదిస్తున్నారు.

అంతే కాదు. ఆరోగ్య కారణాల వల్ల నవ్వలేని వాళ్లకి ఈ రూల్ నుంచి మినహాయింపు ఇవ్వాలనీ అంటున్నారు.నవ్వడం ఎంత మంచిదే అయినా ఇలా బలవంతం చేసి నవ్వించడం వల్ల ఎలాంటి ఉపయోగముండదని తేల్చి చెబుతున్నారు. అంతకు ముందు రీసెర్చ్ కోసం 17 వేల మందిపై స్టడీ చేశారు. వాళ్లందరూ ఎప్పుడెప్పుడు ఎంత సేపు నవ్వుతారో అని అడిగి తెలుసుకున్నారు. కొన్నేళ్ల పాటు వాళ్ల హెల్త్ రికార్డ్‌ని ట్రాక్ చేశారు. వారంలో కనీసం ఓసారైనా నవ్విన వాళ్లలో గుండె సంబంధిత సమస్యలు చాలా అరుదుగా కనిపించాయి. నెలకోసారి నవ్వే వాళ్లలో కొన్ని సమస్యలు కనిపించాయి. ఈ రీసెర్చ్ ఆధారంగానే ప్రభుత్వం అక్కడ నిబంధన తీసుకొచ్చింది.

## భద్రాద్రిలో స్వల్పంగా పెరిగిన నీటిమట్టం

**భద్రాద్రి కొత్తగూడెం**భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం స్వల్పంగా పెరుగుతుంది. మూడు రోజుల క్రితం 4,లేదా 5 అడుగుల మేర ప్రవహించి స్వల్పంగా పెరిగిన గోదావరి నీటిమట్టం 11.5 అడుగులు చేరి ప్రవహిస్తోంది. కొన్ని రోజులుగా నీటిమట్టం తక్కువగా ఉండి ప్రవహించిన గోదావరి ఎగువన కురుస్తున్న వర్షాలకు స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. గోదావరి ఎగువ ప్రాంతంలో ఉన్న చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఎగువన ఉన్న ఛత్తీస్గఢ్ నుంచి వర్షపునీరు రావడంతో తాలిపేరు వద్ద అన్ని గేట్లను వదిలి దిగువన ఉన్న గోదావరి లోనికి నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం 11.5 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం సాయంత్రానికి మరో రెండు అడుగులు వరకు చేరవచ్చు అని సి డబ్ల్యూ సి అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే జిల్లా అధికారులు గోదావరి వరద ముంపు ప్రాంతాలను గుర్తించి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఎడారిని తలపించిన గోదావరి నేడు ఎగువ నుంచి వస్తున్న వరద నీటి వల్ల జలకళను సంతరించుకుంది. గోదావరికి కొత్తనీరు చేరడంతో భద్రాచలం వద్ద గోదావరి పరివాహక ప్రాంతం వరద నీటితో కళ కళ లాడుతోంది. స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద ఇసుకలో ఉన్న గోదావరి నీటిమట్టం క్రమంగా స్నానగట్టాల మెట్ల వద్దకు చేరుకుంటుంది.

## 70 ఏళ్లు... 70 అడుగుల వినాయకుడు

**హైదరాబాద్, జూలై 14**

వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా

సెప్టెంబరు 07 శనివారం వినాయక చవితి. విగ్రహాల తయారీ జోరందుకుంటోంది. ఊరూరా కొలువుతీరే మండపాలన్నీ ప్రత్యేకమే అయినా.. ఖైరతాబాద్ గణేష్ సందడే వేరు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఖైరతాబాద్ వినాయకుడికి విగ్రహం ఈ ఏడాది 70 అడుగులు రూపుదిద్దుకోనుంది. నిర్జల్ ఏకాదశి సందర్భంగా ఇప్పటికే కర్రపూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సరిగ్గా వినాయకచవితికి వారం ముందు స్వామివారి విగ్రహం పూర్తిస్థాయిలో సిద్ధమవుతుందని ఉత్సవ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది సప్తముఖ మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ వినాయకుడు పూజలందుకోనున్నాడు ఈ మేరకు ప్రధాన శిల్పి చినస్వామి రాజేంద్రన్ సహా నిపుణులంతా ఇప్పటికే పనుల్లో వేగం పెంచారు. ఈ ఏడాది పరిస్థితుల ప్రకారం ప్రపంచ శాంతితో పాటూ అందరికీ ఆయురారోగ్యాలు కలిగేందుకు సప్తముఖ గణపయ్యను పూజించాలని చెప్పారు దివ్యజ్ఞాన సిద్ధాంతి గౌరీభట్ల విఠల శర్మ. ఆయన సూచనల మేరకు ఈ ఏడాది సప్తముఖాలతో వినాయకుడిని తయారు చేస్తున్నామని చెప్పింది ఉత్సవకమిటీ. 7 తలలు, 14 చేతులు, తలలపై నాగసర్పాలు...పీఠం అన్నీ కలిపి 70 అడుగుల ఎత్తులో భారీ లంబోదరుడు కొలువుతీరనున్నాడు. గతంలో తయారైన సప్తముఖ గణపతికి భిన్నంగా ఈ సారి విగ్రహాన్ని తయారుచేస్తున్నట్టు శిల్పి చెప్పారు. ఈ నెల 17 న నమూనా చిత్రాన్ని విడుదల చేస్తామన్నారు. ఖైరతాబాద్ గణేశుడికి 70 ఏళ్ల చరిత్ర ఉంది.. 1954లో ఒక్క అడుగు వినాయకుడిని ఉత్సవాలు ప్రారంభించారు. ఆ తర్వాత ఏడాదికో అడుగు పెంచుకుంటూ 60 అడుగులకు పైగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ ఏడాది 70వ సంవత్సరం కావడంతో ఏకండా 70 అడుగు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. పూర్తిగా మట్టితో తయారుచేసిన ప్రతిమను మాత్రమే ప్రతిష్టిస్తామని ఉత్సవకమిటీ సభ్యులు పేర్కొన్నారు. వినాయక నవరాత్రులు అంటే ఖైరతాబాద్ ప్రత్యేకం అయినప్పటికీ భాగ్యనగరంలో బాలాపూర్, చార్మినార్ ,బడి చౌడీ వంటి ప్రాంతాల్లోనూ వైభవంగా వేడుకలు నిర్వహిస్తారు. పదకొండు రోజుల పాటూ పూజలందించడం ఒకెత్తైతే.. నిమజ్జన వైభవం చూసేందుకు రెండు కళ్లు సరిపోవు. నవరాత్రులు పూర్తైన తర్వాత పదో రోజు ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడికి చేరుస్తారు.

## ఢిల్లీ దవాఖానలో కాల్పులు.. రోగి మృతి

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని జీటీబీ హాస్పిటల్‌లో ఓ టీనేజర్ ఆదివారం జరిపిన కాల్పుల్లో ఓ రోగి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రియాజుద్దీన్ (32) పొత్తి కడుపు ఇన్ఫెక్షన్‌తో గత నెల 23 నుంచి ఈ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. 24వ వార్డులో ఉన్న ఆయనపై 18 ఏళ్ల యువకుడు జరిపిన కాల్పుల్లో ఆయన ప్రాణాలు కోల్పోయారు. వ్యక్తిగత కారణాల వల్లే కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నదని డిప్యూటీ పోలీస్ కమిషనర్ (సహదర) సురేంద్ర చౌదరి చెప్పారు.

# కానిస్టేబుల్‌తో భార్య రాసలీలలు

**రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న భర్త ..**

అక్షర విజేత ఖమ్మం ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రాంబాబు పండంటి కాపురంలో చిచ్చు పెట్టాడు. ఓ కేసు విషయంలో కోర్టు చుట్టూ తిరుగుతూ ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయిన కుటుంబానికి సాయం చేస్తున్నట్లు నమ్మించి ఇల్లాలిపై కన్నేశాడు.చెల్లీ.. బుజ్జీ అంటూ వరుస కలిపి మాయమాటలతో దగ్గరై చివరికి అనుకున్నంత పనిచేశాడు. ప్రస్తుతం ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమవగా వివరాలు ఇలా ఉన్నాయి.ఆర్థిక సమస్యలు తీరుతాయని..ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బాంబ్ స్క్వాడ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు రాంబాబు. అయితే ఓకేసు నిమిత్తం కోర్టుకు వచ్చిన త్రివేణితో సన్నిహితంగా మెదులుతూ స్నేహం పెంచుకున్నాడు.అనంతరం వెస్టేజ్ మార్కెటింగ్ లో చేరితే ఆర్థిక సమస్యలు తీరుతాయని పలుమార్లు త్రివేణిని తనవెంట తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే త్రివేణిని శారీరకంగ లొంగదీసుకుని కోరికలు తీర్చుకున్నాడు.అయితే కొద్ది రోజులకు త్రివేణి, రాంబాబుల వ్యవహారంలో అనుమానం వచ్చిన త్రివేణి భర్త నాగేంద్రబాబు.. ఒకరోజు వారిద్దరూ ఏకాంతంగా ఉన్న సమయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాడు.అయితే నాగేంద్రబాబుపై దాడి చేసేందుకు రాంబాబు, త్రివేణిలు ప్రయత్నించారు.




ప్రేమించి కూలాంతర వివాహం చేసుకున్న నాగేంద్రబాబు..
అయితే వారినుంచి తప్పించుకున్న నాగేంద్రబాబు కానిస్టేబుల్ రాంబాబుపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం సీపీ సునీల్ దత్ ను కలిసి వేడుకున్నాడు.

త్రివేణి వద్ద ఉన్న మొబైల్ ఫోన్లో ఇద్దరూ ఏకాంతంగా ఉన్న వీడియోలను అధికారులకు చూపించాడు. దీంతో కానిస్టేబుల్ రాంబాబుతోపాటు త్రివేణిపై ఖానాపురం పోలీసులు కేసునమోదు చేశారు.

పదిసంవత్సరాల క్రితం త్రివేణిని ప్రేమించి కూలాంతర వివాహం చేసుకున్న నాగేంద్రబాబు దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. అయితే ఈ దారుణానికి పాల్పడిన కానిస్టేబుల్ రాంబాబుపై కఠిన చర్యలు తీసుకొని, విధుల నుంచి సస్పెండ్ చేయాలని బాధితుడి తరపు బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లా ప్రజలు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలి:

**జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు**



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-ఎగువ ప్రాంతంలో ఉధృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులలో వరద నీరు విపరీతంగా చేరడం జరుగుతుంది. ఇదే విధంగా వరద కొనసాగితే మన జిల్లాలో ఉన్నటువంటి ఆడా ప్రాజెక్టు యొక్క గేట్లను ఏ క్షణమైనా ఎత్తే అవకాశం ఉన్నందున దిగువన ఉన్న ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ తెలియజేశారు జిల్లా ప్రజలు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేశారు అదేవిదంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేశారు.

౿ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు కూడా అప్రమత్తంగా ఉండాలని మరియు జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

౿ ప్రజలు వాగులు పొంగే రహదారుల్లో ప్రయాణాలు మానుకోవాలని , రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రోడ్లపై వెళ్లే ప్రయాణికులు సాహసాలు చేసి ప్రమాదాలకు గురికావొద్దని,ఆయా ప్రాంతాలలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు

ఌ జిల్లాలో 24 గంటల పాటు పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని ప్రాణహిత నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది దగ్గరకు ఈతలకు వెళ్ళరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి వెళ్లరాదని ఎస్పీ సూచించారు గ్రామాలలో చెరువులు అలుగుల వద్ద పెద్దలు తమ పిల్లలను నదులలోకి, అలుగుల వద్దకు వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని, వర్షాల దృష్ట్యా పోలీసు అధికారులు సిబ్బంది తమ వెంట ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు రోప్స్, టార్చ్ లైట్స్, ట్యూబ్స్, లైవ్ జాకెట్స్ వెంట ఉంచుకోవాలని ఎలాంటి ప్రమాదం ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ పోలీసు అధికారులకు సిబ్బందికి సూచించారు

౿ జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా , రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంబంధిత గ్రామాల సర్పంచ్ లను, మరియు ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు

ఌ వర్షాలలో విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం ఉందని జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా వారిని జాగృతం చేయాలని ,అలాగే విద్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ౿భారీ వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్- 100 కు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని జిల్లా ఎస్పీ తెలిపారు

# డబ్బు కంటే ఆరోగ్యం ముఖ్యం

**ఉచిత వైద్యం ప్రతీఒక్కరికీ అందాలి**

**బ్రైట్ హాస్పిటల్ ఎండి, డాక్టర్ ప్రవీణ్**

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ నాదర్గుల్ లో బ్రైట్ హాస్పిటల్ సేవలను విస్తరిస్తాంనాదర్ గుల్ ప్రజాప్రతినిధులు సేవలను మరవలేం జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరంలో హాస్పిటల్ ఎండీ డాక్టర్ ప్రవీణ్,డబ్బు కంటే ముఖ్యం ఆరోగ్యం. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇల్లు, ఊరు, సమాజం బాగుంటుందని బ్రైట్ హాస్పిటల్ ఎండీ ప్రవీణ్ అన్నారు. ఇవాళ నాదర్ గుల్ ప్రభుత్వ పాఠశాలలో హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, గుడెపు ఇంద్రసేనా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ. పేదలకు ఉచితంగా వైద్యం, మందులు అందించాలని బ్రైట్ హాస్పిటల్ సేవలు అభినందనీయమన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను బడంగ్ పేట కార్పొరేషన్ సహా మహేశ్వరం నియోజకవర్గం మొత్తం విస్తరిస్తామని ఆదర్శ ఫౌండేషన్ ఛైర్పర్సన్, విలేజ్ లైబ్రరీ వ్యవస్థాపకులు జి. అనితారెడ్డి తెలిపారు. పార్టీలకు అతీతంగా సహకరించిన, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు హాస్పిటల్ యాజమాన్యం. ఉచిత వైద్య సేవలుతో పాటు అన్ని పరీక్షలపై 50% రాయితీలు ఇచ్చిన ఆసుపత్రికి కృతజ్ఞతలు తెలిపారు నాదర్ గుల్ ప్రజలు.



# పుట్టిన పాప మృతిపై డిప్యూటీ డిఎంహెచ్ఓ విచారణ.

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక.**



అక్షర విజేత తల్లాడ:ఖమ్మం జిల్లా తల్లాడ మండల ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన పసిపాప మృతి పై సత్తుపల్లి డిప్యూటీ డిఎంహెచ్వో విచారణ చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ఆరోగ్య కేంద్రంలో సంఘటన జరిగినప్పుడు విధుల్లో ఉన్న పలువురిని ప్రత్యేక గదిలోకి పిలిచి విచారించారు. ఈ ఘటనకు కారణమని భావిస్తున్న నర్సుని విచారణకు పిలిచి నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు చిన్నారి మృతి చెందిందని వైద్యుడు సీట్ల తన కుమారుని కూర్చోబెట్టడం తప్పు అని ప్రశ్నించగా కన్నీరు పెట్టింది. తను ఏ తప్పు చేయలేదని బకాయించే ప్రయత్నం చేయగా డిఎంహెచ్వో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పసికందు మృతి పై వారి వాగ్మూలాన్ని వారి వద్ద ఉన్న వివరాలు సేకరించారు. నర్స్ కళావతి పై తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. స్టాఫ్ నర్స్ కళావతి నిర్లక్ష్యం వల్ల గతంలో రెండు తప్పులు జరిగాయని ఇది మూడోదని మీడియా ప్రతినిధులు అడగగా గతంలో జరిగిన తప్పులు ఇకపై జరగవని కఠిన చర్యలు తప్పవని ఆయన మీడియా ప్రతినిధులకు తెలిపారు.

# ఆసిఫాబాద్ లో ఘనంగా మొహరం ఉత్సవాలు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ పట్టణంలోని భువమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం మొహరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు ఈనెల 16 న పెద్ద సరిగేతు కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారి సేవలో అందెల



అక్షర విజేత మహేశ్వరంసికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ప్రత్యేక పూజలో కుటుంబ సమేతంగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు శ్రీరాములు ని ఘనంగా సన్మానించి రానున్న బోనాల ఉత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం శ్రీరాములు, మాట్లాడుతూ ఆషాడ మాసంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆ అమ్మవారి ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై అలాగే తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి



అక్షర విజేత:చిగురుమామిడి:సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. అనారోగ్యాలకు గురై ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం తీసుకున్న పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ పేరిట ఆదుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే విద్య, వైద్యం, వ్యవసాయంకి అధిక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. మన నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ షాబొద్దీన్, గ్రామశాఖల అధ్యక్షులు వంగ కనకయ్య, ఎనగందుల లక్ష్మణ్, కుత్బుద్దీన్ నాయకులు కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్, చందబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గారడిలా సాగిపోతున్న గ్రామీణ వైద్యం

## ప్రధమ చికిత్సలో దోపిడి

## ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్. కార్పొరేట్ సర్వీసెస్.

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లో.ఆర్ఎంపీలు కమీషన్ల కోసం కొందరు విచిత్ర పద్ధతులు మెడికల్ మాఫియా పై అధికారులు చర్యలు శూన్యం. స్థాయికి మించిన వైద్యంతో సామాన్యులకు భారం.కొందరు ఆర్ఎంపీలకే మెడికల్ షాపులు.మెడికల్ షాపులు ఉండేది ఒకరి పేరు మీద.. షాపులో ఉండేది మరొకరు.మెడికల్ షాపుల్లో ఉండే వారికి అర్హత కలిగిన చదువు ఉందా లేదా.మెడికల్ మాఫియా లో ఇంత జరుగుతున్న కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉన్న ఆర్ఎంపీలకు ఆసుపత్రులు సరిపోక కొత్త దోపిడీకి సరికొత్త వైద్య విధానానికి దారి తీస్తూ సకల సౌకర్యాలు తమ వద్ద ఏర్పాటు చేసుకుంటే మెడికల్ షాప్ వద్ద నుండి రక్త పరీక్ష కేంద్రాలు హాస్పిటల్ బెడ్లు చేస్తూ ట్రీట్మెంట్ వారే ఇవ్వడం ఎంబిబిఎస్ స్థాయి వైద్యం కూడా తలదన్నేలా ఆర్ఎంపీ వైద్యాలు గ్రామస్థాయిలో గిరిజన అంతర్రాష్ట్ర కూలీలను దోపిడీ చేస్తున్నారు.ఇదంతా బహిరంగనే జరుగుతున్న కనీసం పట్టించుకోవాల్సిన వైద్య శాఖ అధికారులే నెలవారి ముడుపులు చెల్లించుకుని ముడుపులకు ఆకర్షితులై అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని బహిరంగ చర్చలు సాగుతున్నాయి.?



సామర్థ్యానికి మించి...

నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స వరకే పరిమితం కావాలి.

సర్టిఫైడ్ డాక్టర్ సూచించిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా సెలెన్ పెట్టడం మందులు ఇవ్వడం ఇంజెక్షన్ వేయడం వంటి సేవలు చేయవచ్చు.

నేరుగా పరీక్షించడం రోగ నిర్ధారణ చేయడం మందులు ఇవ్వడం చేయకూడదు.

కానీ ఈ నిబంధన అమలు కావడం లేదు అయితే ఇదే సమయంలో తక్షణ వైద్యసేవలు అందించే వారిగా ఆర్ఎంపీ పీఎంపీలు ప్రజల మనస్సును గెలిచుకుంటున్నారు.

దీంతో కొందరు ఆర్ఎంపీ ప్రథమ చికిత్స వైద్యులు తమ సామర్థ్యానికి మించి వైద్యసేవలు అందిస్తూవైద్యం చేసేటప్పుడు ఇంటికి వెళ్లి బెడ్ మీద పడుకోమని లేక కుర్చీలో కూర్చోబెట్టి ఇంజక్షన్ ఇవ్వాలి కానీ బండి కూడా దిగకుండా దగ్గరకు రమ్మని బండిమీద కూర్చుని పేషెంట్ ను నిలబెట్టి ఇంజక్షన్ ఇస్తుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు పరిస్థితి ఇది. కొందరు రెండు లేక మూడు రోజులు ట్రీట్మెంట్ అందించి ఇక్కడ లాభం లేదు సుదూర ప్రాంతాల్లో అంటే సత్తుపల్లి ఖమ్మం పట్టణాల్లో. మాకు తెలిసిన డాక్టర్స్ ఉన్నారు. అని మాయ మాటలు చెప్పి అక్కడకు తీసుకెళ్లి వేలకు వేలు బిల్లులు వేపించి అక్కడ కూడా లాభాలు పొందుతుంటారు. అని.ప్రజలు.గుసగుసలాడు.కుంటున్నారు.

వారే సొంతంగా వాళ్ళ రిలేషన్స్ పేరు మీద మెడికల్ షాపులు పెట్టి మందులు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఈ తరహ ఘటనలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి.

అలాగే ఒక సాధారణ వ్యక్తి జ్వరం వచ్చిందని గ్రామీణ వైద్యుని దగ్గరికి వెళ్తుంటే రెండు సూదులు వేసి రెండు వందల రూపాయలు 500 రూపాయల మందులు ఎంబీబీఎస్ తరహాలో రాస్తున్న పరిస్థితి కనిపిస్తుంది.రూపాయికి విచ్చే మందుల్ని పది రూపాయలకు అమ్ముతున్న కనీసం అధికారులు. మెడికల్ మాఫియా పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.

ఒక్కొక్క ఆర్ఎంపీ పక్కన సొంత వారి పేరు మీద మెడికల్ షాప్ పర్మిషన్లు తెచ్చుకొని ఒక్కొక్క మెడికల్ షాప్ పుట్టగొడుగుల పెరుగుతూ. ఉన్న కనీసం అధికారులు అటువైపు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారంటే వారికి ఏ స్థాయిలో ముడుపులు అందుతున్నాయో అనటంలో సందేహమే లేదు.?

కొన్ని మెడికల్ షాపుల్లో మైనర్లు మందులు ఇస్తున్నారు పేషంట్ కి జరగరానిది జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు? ఇంత జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు అని పలు ఆరోపణలు లేకపోలేదు.జిల్లా అధికారులు దీనిపై స్పందించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గ్రామీణ వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నా కొందరు సామాజిక కార్యకర్తలు ప్రజలు.

# ప్రజల ఆధారాభిమానాలతో నియోజకవర్గంలో ముందుకు వెళతా:

బీజేపీ రాష్ట్ర నాయకులు డా.,, అంజి యాదవ్



అక్షరవిజేత కోదాడ

ప్రేమనురాగాలు,ఆధారాభిమానాలతో కోదాడ నియోజకవర్గంలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు వెళతానని బిజెపి రాష్ట్ర నాయకులు డా,, మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు.గత సంవత్సరం జులై 14న మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమాన్ని ప్రధాన ఎజెండాగా ఎంచుకొని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఉన్న ప్రధానమైన సమస్యలపై గల మెత్తెందుకు నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేసి నేటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ప్రజలు నన్ను ఎంతగానో ప్రేమించి ఆదరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గ్రామాలలో ప్రధాన సమస్యలపై సంబంధిత అధికారులతోటి,ప్రజా ప్రతినిధుల తోటి మాట్లాడి ఆ సమస్యలు త్వరగా పూర్తయ్యే విధంగా నా శాయశక్తుల కృషి చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాబోయే రోజులలో కోదాడ నియోజకవర్గం అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకం కావున యువత ముందుకు వచ్చి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.

## మల్లు రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన దేవ భాస్కర్ రెడ్డి




అక్షర విజేత మహేశ్వరం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, పుట్టిన రోజు సందర్భంగా జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నిజాముద్దీన్ ,మధుసూదన్ రెడ్డి, యువజన నాయకులు కళ్యాణ్ యాదవ్, మరియు తదితరులు పాల్గొన్నారు,

## రమిడీ కళావతి స్మారిక భవనని ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం ఆల్మాస్ గూడ 26వ డివిజన్ తిరుమల నగర్ ఫేస్ 3 లో స్థానిక కార్పొరేటర్ రామిడి కవిత రాంరెడ్డి, తన సొంత నిధులతో రామిడి కళావతి స్మారక భవనం,నిర్మించిన భవనాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు, సబితా ఇంద్రారెడ్డి, ప్రారంభోత్సవం చేసినారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.కార్యక్రమంలోకార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు సబితమ్మ అభిమానులు కాలని వాసులు, నాయకులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దివ్యాంగులకు భరోసా

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



అక్షర విజేత మహేశ్వరంఅంగవైకల్యం అడ్డుకాకుడదు మీకు బాసటగా నేనున్నానంట్టున్న సబితా ఇంద్రారెడ్డి, నేడు మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కొందరికి బ్యాటరీ బండ్లను పంపిణీ చేశారు.అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని అన్నారు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, కార్యక్రమంలోకందుకూరు మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు లబ్దిదారులు,సబితమ్మ అభిమానులు, పాల్గొన్నారు.

## ఐదు రోజులు భారీ వర్షాలు

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరంభీం జిల్లాల్లో రాగల ఐదు రోజులు భారీ వర్షాలు కురవనున్నాయి. రేపు జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు భారీ వర్ష సూచన ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్ గల్ 9వ



డివిజన్ పరిధిలో చాణిక్యపురి కాలనీ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలుసుకొని సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు, సబితా ఇంద్రారెడ్డి,కార్యక్రమంలో

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,సబితమ్మ అభిమానులు,ప్లట్ల ఓనర్స్,కార్యకర్తలు ప్రతినిధులు పాల్గొనారు .

## రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో అందెల



**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీ సత్య సాయి నగర్ కాలనీలో వెంకటేశ్వర్లు ముద్రాజ్, నివాసంలో నిర్వహించినటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందారు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం అందెల శ్రీరాములు యాదవ్, అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకొని అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ, గాజుల మధు, తుమ్మల రమేష్, రాఘవేంద్ర ముదిరాజ్, విక్కీ సాగర్, మహేష్ ముదిరాజ్, ముఖేష్ కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## పీరీలతో ముస్లిం సోదరులు భారీ ఊరేగింపు.



**అక్షర విజేత తల్లాడ:**మొహర్రం పర్వదినాల్లో భాగంగా ఆదివారం తల్లాడలో ముస్లిం సోదరులు పీర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. తల్లాడలోని పాత తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నూతన పీర్ల సావడి దర్గా వద్ద గత వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, యువకులు, మహిళలు పీర్లను చేతబూని పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మేళ్ళ తాళాలు, డప్పు వాయిద్యాలు నడుమ యువకులు కేరింతలు కొడుతూ స్వామివారిని పట్టణంలో ఊరేగించారు. అనంతరం దర్గా ఎదురుగా ఉన్న హొమగుండంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీర్ల ముజావర్ షేక్. ఈసూభ్, ఆలయ కమిటీ సభ్యులు షేక్ మెహరాజ్, చాంద్ పాషా, యాకుబ్ పాషా, బడే మియా, నన్నేసా, బారెల్లి, బాబు, నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లను ములకలపల్లి మండలానికి అందించాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

**అక్షర విజేత ములకలపల్లి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం దగ్గర సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తీసుకొని జరుగుతున్నది ప్రధానంగా గోదావరి ప్రాంతం దగ్గర్లో ఉన్న ములకలపల్లి మండలం లొ సాగునీళ్లు లేక ఆదివాసీలు. గిరిజన నేతల ప్రజలు సాగు చేసుకుంటున్నా. భూములకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి సీతారామ ప్రాజెక్టు నీళ్లను అందించాలని ఈ ప్రాంతంలో ఉన్న బీడుభూములకు సాగునీరును అందించి రైతులను ఆదుకోవాలని. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో. ములకలపల్లి మండలం గుట్టగూడెంలో ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే కుమార్ ములకలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ మాట్లాడుతూ, ప్రధానమైన ప్రాంతం ఇది ఆదివాసి రైతులు గిరిజనేతల రైతులు భూములు వీడు భూములుగా మారుతున్నాయి. పక్కనే ఉన్న గోదావరి జలాలను ఈ మండలానికి ఇవ్వకుండా ఖమ్మం జిల్లా




పాలేరు వైరా రిజర్వాయర్లకు తీసుకెళ్లటం సరైంది కాదని. గోదావరికి దగ్గరలో ఉన్న ములకలపల్లి మండలానికి సాగునీరు అందించిన తర్వాత ఖమ్మం జిల్లాకు తీసుకుపోవాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఆదినారాయణ. చింతల వెంకటేశ్వర్లు. సురేష్. దొబ్బ వెంకటేశ్వర్లు. కొర్రి వీరస్వామి. దుబ్బ రవి కడియం వీరస్వామి. తదితరులు పాల్గొన్నారు,

## వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ జితేజ్ వి పాటిల్

**అక్షర విజేత భద్రాచలం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గోదావరి వరదలు.అంతకంతకు పెరుగుతున్నందున సంబంధిత అధికారులు ముందు జాగ్రత్త చర్యగా అప్రమత్తంగా ఉండి, ప్రజలు గోదావరి ముంపు బారిన పడకుండా చూడాలని, అలాగే చిన్న వర్షానికి భద్రాచలం పట్టణములోని పలు కాలనీలలో వరద నీరు ప్రవేశించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భద్రాచలం లోని గోదావరి వరదలు వచ్చే ప్రదేశాలను ఆయన.పరిశీలించారు. ముందుగా విస్తా కాంప్లెక్స్ లోని వరదలకు సంబంధించిన పంపింగ్ మోటార్లను మరియు వరద ఎక్కువైనప్పుడు గోదావరిలోకి వదిలే కనెక్షన్ సంబంధించిన పరికరాలను పరిశీలించి, గోదావరిలోని వరద అంచనాను బట్టి సిడబ్ల్యుసి అధికారులు, మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్లు ప్రత్యేకంగా అమర్చిన మోటార్ల ద్వారా నీటిని గోదావరిలోకి వదిలివేస్తూ ఉండాలని, అవసరమైతే మోటార్లు అదనంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు ముంపునకు గురి అయ్యే గ్రామాల ప్రజలకు సంబంధిత సెక్టరల్ ఆఫీసర్లు ఇప్పటినుండే వారికి తెలియజేస్తూ ఉండాలని. ఏమాత్రం గోదావరి వరద పెరిగిన వెంటనే వారిని పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా అన్ని ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. విస్తా కాంప్లెక్స్ లోని గోదావరి నీటిలోకి వదిలే అమర్చిన మోటార్లను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం విస్తా కాంప్లెక్స్ పక్కన ఉన్న డ్రైనేజీ పరిసరాలను ఆయన పరిశీలించి డ్రైనేజీలో చెత్త పేరుకు పోకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని, భద్రాచలం పట్టణ ప్రాంతంలోని చుట్టుపక్కల డ్రైనేజీలలో చెత్త పేరుకుపోవడం వలన నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నందున, నీరు రోడ్లపైకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాలను ఆయన సందర్శించి, కరకట్ట నిర్మాణం పనులు ఎంతవరకు పూర్తయినవని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు, గోదావరి వరదలు పెరగకముందే కరకట్ట నిర్మాణము పూర్తి కావాలని. ఆయన అధికారులను ఆదేశించారు.



కొత్తగా నిర్మించే కరకట్ట పనులను ఆయన స్వయంగా పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం భద్రాచలం పట్టణం మరియు వార్డులలో సేకరిస్తున్న తడి చెత్త ,పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డులలో తరలించడానికి కొత్తగా నిర్మాణం చేపట్టే డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుండే కాక ,వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు ముఖ్యంగా సెలవు దినాలలో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, భక్తులు మరియు పట్టణ ప్రజలు పడవేసే చెత్తను గ్రామపంచాయతీ సిబ్బంది తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి తప్పనిసరిగా డంపింగ్ యార్డ్ లోనే వేయాలని అందుకు గ్రామపంచాయతీ ఈవో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున చెత్త ఎక్కడపడితే అక్కడ పేరుకుపోయి దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతిరోజు భద్రాచలం పట్టణంలో మరియు వార్డులలో ఉన్న రోడ్లపై ఉన్న చెత్తను తప్పనిసరిగా తొలగించి డంపింగ్ యార్డ్ లలో వేయాలని అన్నారు. గ్రామపంచాయతీ ఈవో, సెక్రెటరీ ప్రతిరోజు తప్పనిసరిగా వార్డులను పరిశీలించి గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను తొలగిస్తున్నది, లేనిది పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. అలాగే డ్రైనేజీలలోని పూడికను కూడా తప్పనిసరిగా తొలగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్,భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఆర్ ఐ నరసింహారావు మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

### గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా.. మేం రోగులను ఆదుకుంటున్నాం

**అక్షర విజేత నేలకొండపల్లి**ఎల్ఓసిల ద్వారా 120మందికి పైగా రూ.కోటి వరకు అందజేతతెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో 132 మందికి రూ.32.66లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేతకూసుమంచి: పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని 132 మందికి రూ.32,66,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రోగులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. మన ప్రభుత్వం వచ్చాక .. పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన 120 మందికి పైగా అనారోగ్య బాధితులకు ఎల్ వోసీల ద్వారా రూ. కోటికి పైగా ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ మండలాధ్యకులు కళ్లెం వెంకటరెడ్డి, బెల్లం శ్రీను, మట్టే గురవయ్య, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు తమ్మినేని నవీన్, బజ్జూరి వెంకట రెడ్డి, మదాసు ఉపేందర్, హఫీజుద్దీన్, మద్ది మల్లారెడ్డి, భుజంగ రెడ్డి, భీష్మాచారి, పెంద్ర అంజయ్య, రామిరెడ్డి, నాగేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అబ్దుల్లాపూర్ మెట్ లో కాటమయ్య రక్షణ కవచం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఆనాడు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని గౌడన్నలు ఎంతో కష్టపడ్డారు
కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బలహీనవర్గాల గౌరవం పెరుగుతుందని గౌడన్నలు ప్రచారం చేశారు.
పౌరుషానికి, పోరాటానికి మారుపేరు గౌడన్నలు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటు మహేశ్వరం అభివృద్ధి మాట
అక్షర విజేత ఇబ్రహీంపట్నం
కులవృత్తులకు చేయూత అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.
ఎవరెస్టు ఎక్కిన వారి అనుభవం గౌడన్నల రక్షణకు ఉపయోగపడింది.వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా... బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తోంది.వైఎస్ఆర్ హయాంలో బలహీన వర్గాల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చారు.ఫీజు రీయింబర్స్ మెంట్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు చేపట్టేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు..రాష్ట్రంలో వనమహోత్సవంలో భాగంగా తాటి, ఈత చెట్ల పెంపకం చేపట్టాలని మంత్రి జూపల్లికి సూచిస్తున్నా .. చెరువు గట్లపై కూడా చెట్లు నాటలా ఇరిగేషన్ విభాగంతో మాట్లాడాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచిస్తున్నా..రహదారులు, చెరువుగట్లు, కాలువగట్ల వద్ద తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకుంటాం..గౌడన్నల కులవృత్తిని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.కులవృత్తులపై ఆధారపడిన సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా....మీ పిల్లలను ఉన్నత చదువులు చదివించండి.. వాళ్లను ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దండి.తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో వారు భాగస్వాములు కావాలి..చట్టాలు రూపొందించే స్థాయికి మీ పిల్లలు ఎదగాలి... బలహీన వర్గాలు పాలకులుగా మారాలంటే ఏకైక మార్గం చదువు మాత్రమే..
త్వరలోనే హయత్ నగర్ కు మెట్రో రాబోతుంది.ఇందుకు సంబంధించి అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయి.ఫార్మా కంపెనీల



కోసం సేకరించిన భూమిలో వివిధ యూనివర్సిటీలను, మెడికల్ టూరిజం, పరిశ్రమల ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం..న్యూయార్క్ నగరంతో పోటీ పడేలా మహేశ్వరంలో ఒక అద్భుతమైన నగరం నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది..ఊటీ కంటే అద్భుతమైన రాచకొండ ప్రాంతాన్ని ఫిల్మ్ ఇండస్ట్రీకి అణువుగా మార్చబోతున్నాం..రంగారెడ్డి జిల్లాకు మహర్దశ రాబోతోందిప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక కేంద్రంగా రంగారెడ్డి జిల్లాను తీర్చిదిద్దుతాంఓడిపోయి ఫామ్ హౌస్ లో ఉన్నోళ్లను నేను అడుగుతున్నా...ఔటర్ రింగ్ రోడ్, ఫార్మా ఇండస్ట్రీ, అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ తెచ్చింది కాంగ్రెస్ కాదా?మీరేం తెచ్చారు... డ్రగ్స్, గంజాయి తప్ప..కాంగ్రెస్ పని అయిపోయింది అన్నవాళ్లు.. ఇప్పుడు వాళ్ల వైపు ఎంతమంది ఉన్నారని లెక్కపెట్టుకునే పరిస్థితి..తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ కు మద్దతుగా బీఆరెస్ ఎమ్మెల్యేలు వస్తున్నారు...మీరు ప్రభుత్వాన్ని పడగొడతామంటే.. ప్రభుత్వాన్ని నిలబెట్టాలని వాళ్లు మద్దతుగా వస్తున్నారు..పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది..గత బీఆరెస్ పాలకులు తెలంగాణను అప్పులకుప్పగా మార్చారు.. మేం ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం..చల్ల నరసింహా రెడ్డి టియుఎఫ్ఐడిసి చైర్మన్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు

## వాహనాల తనిఖీలు




**అక్షర విజేత సిద్దిపేట**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 52 నమోదు చేయడం జరిగింది రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపిన వారికి పై కాంటాక్ట్ కేసులు 343, నాన్ కాంటాక్ట్ కేసులు 592, నమోదు చేయడం జరిగింది. ఈ చాలన్ పెండింగ్ ఉన్న 111 వాహనాలను గుర్తించి వాహనాలపై ఉన్న పెండింగ్ చాలన్ల డబ్బులను సంబంధిత బాధితుల ద్వారా కట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై శనివారం రోజు సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 52 నమోదు చేయడం జరిగింది, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపిన వారికి పై కాంటాక్ట్ కేసులు 343, నాన్ కాంటాక్ట్ కేసులు 592, నమోదు చేయడం జరిగింది, ఈ చాలన్ పెండింగ్ ఉన్న 111 వాహనాలను గుర్తించి వాహనాలపై ఉన్న పెండింగ్ చాలన్ల డబ్బులను సంబంధిత బాధితుల ద్వారా కట్టించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.వాహన తనిఖీలలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా దాచిపెట్టిన పిడిఎస్ రైస్ పట్టుకున్న పోలీసులు



**అక్షర విజేత సిద్దిపేట**
అక్రమంగా దాచిపెట్టిన ప్రభుత్వ రేషన్ బియ్యం 8 క్వింటాళ్ల పి డి ఎస్ రైస్ పట్టుకున్న సిద్దిపేట టాస్క్ఫోర్స్ %ం% చిన్నకోడూర్ పోలీసులు. చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీం నగర్ గ్రామ శివారులో కళ్ళెం కనుకయ్య తండ్రి మల్లయ్య ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం దాచి పెట్టినారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది చిన్నకోడూర్ పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలి..ఏఐటియుసి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు బ్లాక్లను నేరుగా సింగరేణికే కేటాయించాలని



కోరుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈరోజు గోలేటికి వచ్చిన ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడెం నగేష్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బోగే ఉపేందర్,రాయిల్లా నర్సయ్య,సాగర్ గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని ఎంపీ కోరారు, వేలం పాటను రద్దుచేసి నేరుగా సింగరేణికి కేటాయించాలని అన్నారు. బొగ్గు బ్లాకులు సింగరేణికి రాకుంటే సింగరేణి మనుగాడా ప్రశ్నార్థకంగా మారుతుందని, గుజరాత్, ఒరిస్సా, జార?ండ్ రాష్ట్రాలలో నామినేషన్ పద్ధతి ద్వారా ఆయా రాష్ట్రాలకి కేటాయించాలని అలాగనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలను చెల్లించాలని కోరారు

## యువజన సంఘం బాచుపల్లి వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు

జైత్వరం ఎక్స్ ఎంపిటిసి గుండాల సురేష్



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ జైత్వారాం బాచుపల్లి గ్రామాల ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది .ప్రేమతో మీరు చేసిన ఈ సన్మానం నాకెంతో ఆనందాన్నిచ్చిందిగత ఐదు సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులకు ఓర్చుకొని బాచుపల్లి గ్రామ ప్రజలు నా వెన్నంటే ఉండి పలు అభివృద్ధి కార్యక్రమాలలో నన్ను ముందుకు నడిపిన యువతరానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను పదవిలో ఉన్న లేకపోయినారేయింబవళ్లు మీ వెన్నంటే ఉంటానని మాట ఇస్తున్న,గొప్ప రాజకీయ సామాజిక వర్గం మధ్యతరగతి నుండే ఉద్భవిస్తుంది, ఈ కార్యక్రమంలో అభిమానులు, కార్యకర్తలు,స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు

## జగన్నాథ రథయాత్ర.. ప్రారంభించిన హరీశ్ రావు

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేటలో జగన్నాథ రథయాత్రను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. మొదటిసారి సిద్దిపేటలో జగన్నాథ రథయాత్ర ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. జగన్నాథుడు అంటే యావత్ జగతికి నాథుడని అన్నారు. అలాంటి జగన్నాథుని యాత్ర మన సిద్దిపేటలో జరుగుతున్నది అంటే మన అందరికీ ఆ ప్రభువు ఆశీస్సులు ఉన్నట్టేనని అన్నారు. ఆధ్యాత్మికతకు సిద్దిపేట కేంద్రమని తెలిపారు.



అక్షర విజేత

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలన్నీ సీజ్..



కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్

అక్షరవిజేత కోదాడ నెంబర్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.వాహనాలకు నెంబర్ లేకపోవడం,ఉన్నా కూడా అస్తవ్యస్తంగా ఉండి కనిపించకపోవడం లాంటి వాటిని సీజ్ చేస్తామని పేర్కొన్నారు.ఇదే కాకుండా వాహనాలకు సంబంధించి వివిధ రకాల లైసెన్సులు,ఇన్సూరెన్స్,హెల్మెట్ కలిగి ఉండాలని ఆయన యజమానులకు స్పష్టం చేశారు.ముఖ్యంగా ఇలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామనే విషయం తెలిసినప్పటి కూడా కొంతమంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని అన్నారు.గతంలో వివిధ రకాలుగా అపరాధ రుసుములు విధించినప్పటికీ కూడా ఆ విషయాన్ని పట్టించుకోకపోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. ఇది ఇలా ఉంటే వాహనాల తనిఖీల్లో భాగంగా నంబర్ ప్లేట్లు లేని ఐదు వాహనాలను పట్టుకొని సీజ్ చేసామని తెలిపారు.

## ఈత మొక్కలు నాటిన ఎమ్మెల్యే హరీశ్ రావు



అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లిలో ఆదివారం గౌడ సంఘం సభ్యులతో కలిసి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఈత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాట్లాడారు. గౌడ కులస్తులు కులవృత్తిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మెదక్ ఎంపీ రఘునందన్

అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల శివారులోని బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డితో కలిసి మెదక్ ఎంపీ రఘునందన్ రావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలు, పరిపాలనపై పెడితే బాగుంటుందన్నారు.



## మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనం ఎత్తుకున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

అక్షర విజేత గజ్వేల్ : మహంకాళి అమ్మవారి ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి అందరు బాగుండాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆషాడ మాసం బోనాల మహెూత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్న మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ఆషాడ మాసం బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ గజ్వేల్ లో శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం మున్సిపల్ పాలకమండలి ఆలయం పాలకవర్గం ఆధ్వర్యంలో దినదినం అభివృద్ధి చెందుతుందని సకాలంలో వర్షాలు కురిసి అందరు బాగుండాలి అని అన్నారు . గత ప్రభుత్వం కెసిఆర్ హయంలో బోనాల పండుగ ఎంతో వైభవంగా ప్రారంభించారాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరుప్రతాపరెడ్డి,ఆలయ ధర్మకర్త కాల్వ శ్రీధర్ రావు, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

రాబోయే మున్సిపల్, లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేస్తాం

తెలంగాణ రాష్ట్ర నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సునీల్ జాదవ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర నేషనల్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సునీల్ జాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఆర్అండ్ బి అతిథి గ%-%హంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి ఎన్సీపీ కార్యకర్తలు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. జాతీయ పార్టీ ఆదేశానుసారము ఎన్సీపీ పార్టీని గల్లీ నుంచి ఢిల్లీ వరకు బలోపేతం దిశగా కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో అన్ని




స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రం జనరల్ సెక్రటరీ గోపాల్ , రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ భాషా , మైనార్టీ డిస్టిక్ ప్రెసిడెంట్ సయ్యాద్ గౌస్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు విఠల్, అదిలాబాద్ అధ్యక్షులు శ్రీనివాస్, నిజామాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ అలీం, ఎన్సీపీ యూత్ అధ్యక్షులు అమీర్ ఖాన్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యకర్తలు





శేరిలింగంపల్లి ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరిన శుభసందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని శేరిలింగంపల్లి వివిధ కాలనీలో నుండి వచ్చి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేసి తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాసటగా నిలవలన్నదే తన లక్ష్యం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రథమ



కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయం అని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,శ్రేయభిలాషుల అభీష్టం మేరకు వారి సూచనల మెరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగిందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఏడు నెలలుగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటపడిందని , కాంగ్రెస్ పార్టీ లో చేరితే అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ అన్ని డివిజన్ ల కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రికి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యేలు

వికారాబాద్: జూలై 14

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి ఎమ్మెల్యేలు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల్లో భాగమైన కొందరు పరిగి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును త్వరితగతిన నిర్మించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పరిగి స్థానిక ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు సాగునీరు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంతో షాద్ నగర్ పరిగి చేవెళ్ల తాండూర్ నియోజవర్గ ప్రజలకు సాగునీరు కష్టాలు తీర్చవచ్చని ఎమ్మెల్యేలు మంత్రికి తెలిపారు

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com